# Bible Stories for Children to Read and Color

# బైబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి

## 24- విత్తనములను విత్తువాడు

(THE PLANTER OF SEEDS)



సమర్పించినవారు

బైబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి **Bible Stories for Children to Read and Color**

## 24- విత్తనములను విత్తువాడు

(THE PLANTER OF SEEDS)



## 24- విత్తనములను విత్తువాడు (THE PLANTER OF SEEDS)

*మత్తయి 13:3-8*

యేసు దినములలో ఒక రైతు తన భూమిలో విత్తనములను చల్లి విత్తెను. అవి బాగుగా పెరిగి పెద్ద మొక్కలుగా మారాలని అతడు కోరుకొనెను. కాని కొన్ని పక్షులు వచ్చి ఆ విత్తనములలో కొన్నిటిని తినివేసెను. పక్షులు తినిన కారణముచేత అవి ఫలించలేదు. కొన్ని విత్తనములు రాతినేలను పడినందున ఆ విత్తనములు కూడా ఎదుగలేదు. ముళ్ళపొదలు కొన్నిటిని అణచివేసెను. కాని కొన్ని విత్తనములు మంచి నేలనుపడి పెరిగి పెద్ద మొక్కలుగా మారెను.

ఈ కథలో విత్తనము దేవుని వాక్యముగా ఉన్నదని మనకు యేసు చెప్పుచున్నాడు. విత్తనములు మంచినేలను పడి ఫలించి పెద్ద మొక్కలుగా పెరగాలని యేసు మనకు చెప్పుచున్నాడు. దేవుని వాక్యము అను విత్తనములను మనలోనుండి పక్షులు ఎత్తుకొని పోయినట్లుగా ఎవరును ఎత్తుకొని పోకుండా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించుచున్నాడు. అలా అయితే ఆ వాక్యము ఫలించదు. ముళ్ళ పొదలు కొన్ని మొక్కలని అణచి వేసినట్లుగా దేవుని వాక్యమును మన హృదయములో అణచివేయు దేనినైను మనము అనుమతించకూడదు.

మంచినేలను పడి ఫలించి రక్షించబడిన మొక్కల మాదిరిగా మనలోని విశ్వాసము కూడా మన హృదయములలో పెరిగి ఫలించాలని యేసు మనలను కోరుచున్నాడు.

ప్రార్థన

ప్రభువైన యేసు! మేము నీవాక్యమును ప్రేమించి, సంతోషముగా విని దానిని నేర్చుకొనునట్లు చేయుము. ఆమెన్.

చిన్న బిడ్డలకొరకు కంఠత వాక్యము

యోహాను 8:47

"దేవుని సంబంధియైనవాడు దేవుని మాటలు వినును."

# బైబిల్ లోని జీవులు

## వానపాము



వానపాములు మనకు ఎంతో ఉపయోగకరముగా ఉన్నవి. అవి నేలను (భూమిని) సారవంతముగా మార్చి మొక్కలు ఆరోగ్యకరముగాను బలముగా పెరుగుటకు సహాయపడుచున్నవి. అవి మృత పదార్థములను తినుచుండుటవలన నేల శుభ్రమగుచున్నది. అవి ఈ పనిలో నేల అంతా తిరుగుచుండును.

వర్షము పడుచున్నప్పుడు వర్షపునీటిలో పైకు వచ్చు వాన పాములను ఎప్పుడైనా చూచితిరా? ఈ వానపాములు చాలా వరకు చనిపోవుటకు కారణమేమనగా అవి తమ సారవంతమైన ప్రాంతమును వదలి వేరే చెడ్డదారిలో వెళ్ళుచుండుట వలననే అవి చనిపోవును. ఆ పాఠములో చెప్పబడుచున్న దేవుని వాక్యము ఈ వృత్తాంతమును వివరించుచున్నది. బైబిల్ లోని దేవుని కథలను వినునప్పుడు మనము వాటి గురించి నిజముగా ఆలోచించి మరియు అవి మనకు చెప్పుచున్న రీతిగా ప్రతిదినము మనము ఆచరించవలెను. మనము బైబిల్ పాఠములను నిర్లక్ష్యము చేసినయెడల మనముకూడా వానపాములవలె తప్పుడు మార్గములో వెళ్ళి నశించిపోగలము.

# కీర్తనలు 92:12-15

12 నీతిమంతులు ఖర్జూరపు చెట్టులా అభివృద్ధి చెందు
తారు. వారు లెబానోనులోని దేవదారు వృక్షంలా
పెరుగుతారు.
13 మంచి మనుష్యులు యెహోవా ఆలయంలో నాట
బడిన మొక్కలవలె బలంగా ఉంటారు. వారు మన
దేవుని ఆలయంలో బలంగా ఎదుగుతారు.
14 వారు వృద్ధులైన తరువాత కూడా ఫలిస్తూనే
ఉంటారు. వారు ఆరోగ్యంగా ఉన్న పచ్చని
మొక్కల్లా వుంటారు.
15 యెహోవా మంచివాడని నేను చెబుతున్నాను.
ఆయనే నా బండ. ఆయనలో అవినీతి లేదు.

Translated by CLCI Bible College - Nidubrolu